**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 18.12.2019.

## రాజధాని అంశంపై కమిటీ నివేదిక వచ్చేవరకు సంయమనం పాటించాలి
## రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ(యం) విజ్ఞప్తి

రాష్ట్ర రాజధాని అంశంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి డిసెంబరు 17వ తేదీన ప్రకటన చేశారు. నిపుణుల కమిటీ నివేదిక ఇవ్వకముందే రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలు గందరగోళం సృష్టించడం తప్ప ప్రయోజనం ఏమీ లేదని ప్రజలు భావిస్తున్నారు. ఇవి అనేక అనుమానాలకు తావిసుస్తున్నది. రియల్ ఎస్టేట్ ప్రయోజనాలు దాగి ఉన్నాయన్న అనుమానాలకు ఆస్కారం ఇస్తున్నది. రాజధాని అంశం వివాదాస్పదంగా మారరాదని ప్రజలు కోరుకుంటున్నారు. గతంలో చంద్రబాబు నాయుడుగారు అనుసరించిన పద్ధతినే జగన్మోహన్ రెడ్డి గారు కూడా కొనసాగించడం దురదృష్టకరం. నాడు శివరామకృష్ణన్ కమిషన్ వేసినా దానితో నిమిత్తం లేకుండానే అమరావతిని రాజధానిగా ప్రకటించి మాస్టర్‌ప్లాన్ పేరుతో తెలుగుదేశం ప్రభుత్వం పెద్దయెత్తున భూములను బలవంతంగా సేకరించింది. అభివృద్ధిని ఒకేచోట కేంద్రీకరించడం సరికాదని నాడు సిపిఐ(యం) గట్టిగా వాదించింది. నేడు నిపుణుల కమిటీని నియమించి వారు నివేదిక ఇవ్వకముందే వివిధ రకాల ఆలోచనలను సభ ముందుంచడం వలన గందరగోళం తప్ప ప్రయోజనం ఏమీ ఉండదు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల ప్రజల మధ్య అపోహలు పెంచడానికి కూడా ఇది దోహదపడుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కమిషన్ నివేదిక వెలువడిన అనంతరం అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరుతున్నాము. ప్రభుత్వం ఏకాభిప్రాయం సాధించడం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## తెలుగు మాధ్యమంపై మండలి తీర్మానంపై హర్షం

రాష్ట్రంలో ఇంగ్లీషు మీడియంతోపాటు తెలుగు మాధ్యమం కూడా సమాంతరంగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చేసిన తీర్మానంపై సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. దీనికి చొరవ తీసుకున్న పిడిఎఫ్ ఎమ్మెల్సీలను, ఓటింగ్‌లో పిడిఎఫ్‌కు మద్ధతు ఇచ్చిన ఇతర పార్టీల ఎమ్మెల్సీలను అభినందిస్తున్నది. ప్రతిష్టకు పోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ తీర్మానాన్ని గౌరవించి రెండు మాధ్యమాలను సమాంతరంగా కొనసాగించాలని, ఏ మాధ్యమంలో చదవాలో ఎంచుకునే అవకాశం విద్యార్ధులకు, తల్లిదండ్రులకు కల్పించాలని, ప్రైవేటు విద్యాలయాల్లో కూడా ఇదే పద్ధతిని అనుసరించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి